క్లుప్తంగా...

సేవా కార్యక్రమాలను విస్తరిస్తాం



మల్కాజిగిరి: నందికంటి శ్రవణ్‌కుమార్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని మేడ్చల్ కాంగ్రెస్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. సోమవారం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ కస్తూర్బానగర్ కాలనీలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ ముత్తూట్ ఎం జార్జ్ ఫౌండేషన్ సంస్థ సహకారంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 6, 7వ తేదీల్లో తాళ్లబస్తీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, ఉమేష్‌సింగ్, బి.కె.శ్రీనివాస్, వినోద్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయండి



వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్

మల్కాజిగిరి: మల్కాజిగిరి డివిజన్‌లో నూతనంగా నిర్మించిన పార్కులతో పాటు పలు కాలనీల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మల్కాజిగిరి సర్కిల్ డీసీ రాజుకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ భగత్‌సింగ్‌నగర్, ఎల్‌బీనగర్ పార్కుల్లో, ఎస్పీనగర్, భగత్‌సింగ్‌నగర్‌లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయాలని, రాబోయే బోనాల పండగలోపు పనులు పూర్తి చేయాలని కోరామన్నారు. కార్యక్రమంలో వేణు, సుబ్బారావు, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ విద్య అందించడమే లక్ష్యం



మల్లాపూర్‌లో బడిబాట కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు

మల్లాపూర్: అందరికీ విద్య అందించాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. సోమవారం మల్లాపూర్ సెక్టార్‌కు చెందిన అంగన్‌వాడీ టీచర్లతో కలిసి మల్లాపూర్ హైస్కూల్లో వద్ద అంగన్‌వాడీ బాట.. బంగారు బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు మాట్లాడారు. మూడేళ్లు దాటిన పిల్లల్ని తప్పనిసరిగా పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. బడి మానేసిన విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తిరిగి బడికి పంపాలని తల్లిదండ్రులను చైతన్యం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వాణి, స్వరూప, దేవకరుణ, నాగరాణి, మమత, హిమ బిందు, ఆయాలు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ బైక్స్.. ఎక్స్‌పీరియన్స్ రైడ్స్..

సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ ఎలక్ట్రానిక్ వాహన తయారీ సంస్థ మేటర్ పర్యావరణ దినోత్సవాల సందర్భంగా ఇవి వాహన వినియోగదారుల కోసం ఎక్స్‌పీరియన్స్ రైడ్స్‌ను సోమవారం ప్రారంభించింది. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధులు తెలిపారు. నగరంలోని తమ అన్ని షోరూమ్స్‌లో ఈ రైడ్స్‌ను ఆస్వాదించవచ్చని వివరించారు.

పర్యావరణ కాలుష్యంతో భారీ నష్టం



మొక్కలు నాటుతున్న సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్



కాప్రా సర్కిల్‌లో అవగాహన ర్యాలీలో డాక్టర్ స్వప్నారెడ్డి

అల్వాల్: అల్వాల్‌లోని లయోలా అకాడమీ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి లయోలా అకాడమీ వైస్ చైర్మన్ ఫాదర్ అమర్‌రావు హాజరై పర్యావరణ దినోత్సవం ప్రాముఖ్యతను తెలియజేశారు. పర్యావరణ కాలుష్యం వల్ల మానవాళికి జరిగే నష్టాల గురించి తెలియజేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణం ఎలా కాలుష్యం అవుతుందో.. దాన్ని ఎలా నియంత్రించాలి అనే విషయాన్ని వివరించారు. కార్యక్రమంలో అకాడమీ కరస్పాండెంట్ ఫాదర్ ఫ్రాన్సిస్ జేవియర్, ప్రిన్సిపాల్ ఫాదర్ విజయ్‌కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవికుమార్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్‌లో..

పర్యావరణ పరిరక్షణలో అందరు భాగస్వాములు కావాలని సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్ అన్నారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా నేరేడ్‌మెట్‌లోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో సివిల్ జడ్జి కిరణ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు.



పక్షిగూళ్లను పంపిణీ చేస్తున్న నంబూరి కృష్ణంరాజు

ప్రకృతిపై నిర్లక్ష్యం వద్దు..

కాప్రా: ప్రకృతిపై నిర్లక్ష్యం చేస్తే మానవ మనుగడే ప్రశ్నార్థకం అవుతుందన్నారు కాప్రా సర్కిల్ ఏఎంహెచ్ఓ డాక్టర్ స్వప్నారెడ్డి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం కాప్రా సర్కిల్‌లోని ఆయా డివిజన్లలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జీవకోటి మనుగడ ప్రకృతి, పర్యావరణంపై ఆధారపడి ఉందని, ప్రకృతిని నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, ప్లాస్టిక్‌ను నివారించాలని పిలుపునిచ్చారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన స్వచ్ఛ ఆటో డ్రైవర్లు రమేష్, రామానుజంను రాంకీ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్వచ్ఛ ఆటో నిర్వాహకులు, రాంకీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

భావి తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే దిశగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతగా నడుచుకోవాలన్నారు పర్యావరణ ప్రేమికుడు నంబూరి కృష్ణంరాజు. ప్రతి జీవికి జీవనాధారం ప్రకృతి అని, ఈ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఈశ్వరిపురి కాలనీలో ఆయన మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. నంబూరి కృష్ణంరాజు సొంత ఖర్చులతో మొక్కలు పెంచి ఉచితంగా పంపిణీ చేస్తుంటారు. వీటితో పాటు పక్షిగూళ్లు, వాటికి కావాల్సిన దానా కూడా పక్షి ప్రేమికులకు ఉచితంగా అందిస్తారు. అనంతరం స్థానికులు, చిన్నారులతో కలిసి మొక్కలు నాటారు. మొక్కలు కావాలనుకునే వారు తమను సంప్రదించవచ్చని, అవసరమైన వారు ఫోన్: 99891 83004.

విద్యుత్ రంగంలో విశిష్ట ప్రగతి

- ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి

కుషాయిగూడ: విద్యుత్ రంగంలో రాష్ట్రం విప్లవాత్మక ప్రగతి సాధించి దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం నోమా కల్యాణ మండపంలో విద్యుత్ ప్రగతిపై నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు సమయంలో నిత్యం కరెంటు కోతలు, పవర్ హాలిడేలతో సంక్షోభంలో ఉన్న రాష్ట్రం ప్రస్తుతం 24 గంటల నిరంతర విద్యుత్ అందిస్తూ ప్రగతిపథంలో పయణిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ విజన్, ఉద్యోగుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమానికి కూడా పెద్దపీట వేశారన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలను రూపకల్పన చేసి అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌కే సొంతమన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో శిల్పారామం-2, ఉప్పల్‌లో స్కైవే నిర్మాణం, మహిళా పోలీస్‌స్టేషన్ ఏర్పాటుతో నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి పాటుపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, ఎస్ఈ రాముడు, కాప్రా, ఉప్పల్ సర్కిళ్ల డీసీలు శంకర్, అరుణకుమారి, ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్‌రెడ్డి, ఐలా సెక్రటరీ బాలరాజు, ఉప్పల్ క్రికెట్ అసోసియేషన్ సీఈఓ అనిల్‌తో పాటు పలువురు అధికారులు రాములు, సాయిప్రసాద్, సూర్యనారాయణ, సుభాష్, బాలకృష్ణ, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు

మల్కాజిగిరి: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని మేడ్చల్ ఆపరేషన్ విభాగం ఇన్‌చార్జి సీజీఎం భిక్షపతి అన్నారు. సోమవారం మల్కాజిగిరి శ్రీదేవి ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ విద్యుత్ సంస్థల ఆధ్వర్యంలో తెలంగాణ విద్యుత్ విజయోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014కు ముందు రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉండటమే కాకుండా అనేక సవాళ్లను ఎదుర్కోవాల్సి వచ్చిందన్నారు. ప్రస్తుతం నిరంతరం విద్యుత్ సరఫరా చేసే పరిస్థితికి వచ్చిందన్నారు. రైతులతో పాటు కొన్ని కులవృత్తుల వారికి ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోందన్నారు. ప్రజల సహకారంతోనే విద్యుత్‌రంగం అభివృద్ధి సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ డీసీ జి.రాజు, కార్పొరేటర్లు ప్రేమ్‌కుమార్, శ్రవణ్, రాజ్యలక్ష్మి, సునీతాయాదవ్, విజయశాంతి, డీఈలు సుభాష్, శ్రీనివాస్, చంద్రశేఖర్ స్వామి, ఏడీఈలు యాదగిరి, ఉదయ్ కుమార్, ఏఈ సుదీప్‌రెడ్డి, ఉమ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీజీఎం భిక్షపతి

ఆడపడుచులకు అండగా..



ఉప్పల్ పీహెచ్‌సీలో గర్భిణులకు చీరలు అందజేస్తున్న రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

మధురా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి

ఉప్పల్: మధురా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఉప్పల్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో గర్భిణులకు సామూహిక సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ట్రస్టు చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చీరలు, ఇతర సామాగ్రిని అందజేసి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి సహాయం కావాలన్నా అన్నలా భావించి తమను సంప్రదించాల్సిందిగా కోరారు. ప్రతినెలా క్రమం తప్పకుండా చెకప్‌లు చేయించుకోవాలని, తల్లితో పాటు బిడ్డ ఆరోగ్య క్షేమాలను కాపాడాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణరావు, మెడికల్ ఆఫీసర్ సౌందర్యలత, సూపర్‌వైజర్ బోగ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు ఆయనను శాలువాతో సత్కరించారు.

ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్లే..

కుషాయిగూడ: మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ ఎన్‌టీఆర్‌నగర్‌లో వీధి కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడి తలకు 38 కుట్లు పడిన వృద్ధురాలు ఈశ్వరమ్మతో పాటు మరో ముగ్గురు బాధితులను సోమవారం కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి పరామర్శించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కాలనీలో వీధి కుక్కల సమస్యపై స్థానికులు పలుమార్లు కార్పొరేటర్, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదన్నారు. కాంగ్రెస్ నేతలు పోలేపాక అంజయ్య, కాలనీ అధ్యక్షుడు వాసుచారి, రిజ్వాన్, సాయిగౌడ్, బాలరాజు, లాజర్, మల్లికార్జున్, కొండయ్య ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ చేతన

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ సాయిచిత్రనగర్, రవీంద్రనగర్ కాలనీలో జరుగుతున్న తాగునీటి పైపులైన్, రోడ్డు పనులను సోమవారం కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని ఆమె సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జలమండలి ఏఈ ఆసీఫ్ అలీ, జీహెచ్ఎంసీ ఏఈ సాయికిరణ్, బీజేపీ నాయకులు సంజయ్ పటేల్, వెంకన్నగౌడ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

గంజాయి మత్తులో హల్‌చల్ చేసిన యువకుడిపై కేసు



నిందితుడు శివ

కుషాయిగూడ: గంజాయి మత్తులో హల్‌చల్ చేసి ఆర్టీసీ బస్సు, ఆటోల అద్దాలను ధ్వంసం చేసి స్థానికులను భయభ్రాంతులకు గురిచేసిన యువకుడు శివపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు సోమవారం తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ షఫి తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని మద్యం పరీక్షలు నిర్వహించగా 360 పైగా నమోదైనట్లు తెలిపారు. పబ్లిక్ ప్రాపర్టీ ధ్వంసం, స్థానికులను భయభ్రాంతులకు గురిచేసినందుకు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడి ఆరోగ్య కారణాల దృష్ట్యా రిమాండ్ చేయలేదని ఎస్ఐ పేర్కొన్నారు. కాగా నవోదయ నగర్‌కు చెందిన నిందితుడు శివ గత నేరచరితను దృష్టిలో ఉంచుకొని కఠినంగా శిక్షించి ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సుపరిపాలన, పేదల సంక్షేమమే బీజేపీ లక్ష్యం

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి

అల్వాల్: సుపరిపాలన, పేదల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందని కేంద్ర బొగ్గు గనులు, పార్లమెంట్ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేసి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం నేరేడ్‌మెట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పేదలు, అట్టడుగు వర్గాలకు చేయూత అందించడంతోపాటు రైతు సంక్షేమానికి భరోసా కల్పించామన్నారు. మహిళా శక్తికి నూతనోత్తేజం కల్పించడంతోపాటు మధ్య తరగతి ప్రజల జీవన ప్రమాణాన్ని పెంపొందించామన్నారు. విదేశాంగ విధానం, జాతీయ భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. 80 కోట్ల మంది భారతీయులకు ఆహార భద్రతను కల్పించామన్నారు. 3 కోట్ల మంది పేదలకు కనీస వసతులు కల్పించడంతోపాటు అందుబాటు ధరల్లో గృహ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో గోపు రమణారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరీష్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, మల్కాజిగిరి నియోజకవర్గం కన్వీనర్ సదానంద్‌గౌడ్, కార్పొరేటర్లు శ్రవణ్‌కుమార్, రాజ్యలక్ష్మీ, సునీతయాదవ్, టీంసాయి, హనుమంతరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు శిబిరంలో మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. 27వ డివిజన్ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎవరికీ అంధత్వం లేకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఈ శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవిగౌడ్, 27వ డివిజన్ కార్పొరేటర్ బందారం అంజలిదేవి, బీఆర్ఎస్ నాయకులు బందారం శ్రీధర్‌గౌడ్, మెడికల్ ఆఫీసర్ రవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెరువుల పండగను విజయవంతం చేయాలి

సాక్షి, మేడ్చల్ జిల్లా: ఈనెల 7న సాగునీటి దినోత్సవం, 8న ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో వేయి మందితో సభను ఏర్పాటు చేయాలని, ఇందులో రైతులతో పాటు ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు పాల్గొనాలన్నారు. 7న కీసర మండలంలో చీర్యాలలోని నాటికన్ చెర్వు, దుండిగల్ పెద్ద చెరువు, గండిమైసమ్మ చెరువుల వద్ద పలు కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. 8న ఊరూరా చెరువుల పండగ కార్యక్రమం భాగంగా చెరువుల పండగను పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. చెరువుల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఊరూర చెరువుల పండుగ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. గ్రామ దేవతలకు పూజలు నిర్వహించడం, బతుకమ్మ, కోలాటం, బోనాలు, రంగవల్లులను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. చెరువులను అందమైన పూలతో అలంకరించాలని అధికారులకు సూచించారు. చెరువుల వద్ద గజ ఈతగాళ్లు, వలంటీర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి చెరువు వద్ద పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శుల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేలా చూడాలన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

హబ్సిగూడ: హబ్సిగూడ డివిజన్ వెంకట్‌రెడ్డినగర్, రాంరెడ్డినగర్‌లోని శ్రీమల్లిఖార్జున స్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొమురయ్య, బీఆర్ఎస్ నాకులు జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గరిక సుధాకర్, ప్రభాకర్, డాక్టర్ చారి, శ్రీధర్, శివ, కృష్ణ, సాయి, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి కృషి చేయాలి

చర్లపల్లి డివిజన్ నాగార్జునగర్ కాలనీ ఫేస్-1 నూతన కార్యవర్గం సభ్యులు సోమవారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్ష కార్యదర్శులు సింగిరెడ్డి నర్సింహారెడ్డి, గుగులోలు బాలాజీనాయక్, ఉపాధ్యక్షులు రేసు రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సభ్యులను ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీ నూతన కార్యవర్గం కాలనీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీఎస్ ప్రతినిధులు ఎంపల్లి పద్మారెడ్డి, రమేష్‌గౌడ్, రామచంద్రరావు, ధర్మారెడ్డి, బీరయ్య, సత్యనారాయణ, మల్లారెడ్డి, రామకృష్ణ, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.




బ్రహ్మోత్సవాల్లో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



నాగార్జునగర్ కాలనీ ఫేస్-1 నూతన కార్యవర్గాన్ని సత్కరిస్తూ..

పీర్జాదిగూడ రోల్ మోడల్



బండి గార్డెన్‌లో మెగా ఆర్ఆర్ఆర్ మేళాలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: ప్రజల భాగస్వామ్యంతో పీర్జాదిగూడ కార్పొరేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఇతర ప్రాంతాలకు మార్గదర్శకాలుగా ఉంటున్నాయని సీడీఎంఏ డైరెక్టర్ సత్యనారాయణ ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక బండి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన మెగా ఆర్ఆర్ఆర్ మేళాను సోమవారం పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణతో కలిసి సందర్శించారు. అన్ని కార్యక్రమాలు బాగున్నాయన్నారు.

మేయర్ జక్కా వెంకట్‌రెడ్డికి కేటీఆర్ అభినందనలు

పర్యావరణ దినోత్సవం నేపథ్యంలో మహానగరంలోని ఖైరతాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ శాఖామంత్రి కేటీఆర్ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డితో పాటు పాలకవర్గాన్ని అభినందించారు. ఆర్ఆర్ఆర్ కార్యక్రమంతో పాటు చెత్తసేకరణ, దాని నుంచి సేంద్రీయ ఎరువులు తయారు చేయడాన్ని ప్రశంసించారు. రెడ్యూస్, రీయూస్, రీసైకిల్ నిర్వాహణతో పాటు వ్యర్థాల సేకరణలో ఉత్తమ ఫలితాలు సాధించిన నేపథ్యంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పీర్జాదిగూడను ఉత్తమ బహుమతికి ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతులమీదుగా పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ ఏఐ వినీల్ కుమార్ బహుమతులను అందుకున్నారు.

విద్యార్థుల కృషితోనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

ఘట్‌కేసర్: ఔత్సాహిక ఇంజినీర్లు నూతన సాంకేతికను దృష్టిలో ఉంచుకొని కోర్సులు ఎంపిక చేసుకోవాలని, విద్యార్థుల కృషితో ఉత్తమ ఫలితాలు సాధ్యమని అనురాగ్ యూనివర్సిటీ(ఏయూ) వైస్ చాన్సలర్ రామచంద్రం అన్నారు. సోమవారం వెంకటాపూర్ ఏయూలో అనురాగ్-23 సెట్ ఫలితాలు విడుదల చేసిన అనంతరం మొదటి 10 స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.6.5 కోట్ల ఉపకార వేతనాలు అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ సీఈవో నీలిమా మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులను సమాజానికి అందించాలనే లక్ష్యంగా యూనివర్సిటీలో నాణ్యమైన విద్యతో క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. మొదట ప్రవేశం పొందిన 500 మంది విద్యార్థులకు అర్హత ఆధారంగా ఉచిత ల్యాప్‌టాప్‌లు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో అనురాగ్ పల్లా, అనురాగ్ సెట్-23 కన్వీనర్ శ్రీనివాసరావు, ప్రొఫెసర్ ముత్తారెడ్డి, డీన్ సుధీర్‌రెడ్డి, అకాడమిక్స్ డీన్ విజయకుమార్, ప్రొఫెసర్ విష్ణుమూర్తి పాల్గొన్నారు.

